# వర్షాలు - వెల్లువలు

(మొదటి పేజీ కొరవ)

యుంచే దేవట్టుగోతకు పైభాగముగ ప్రవహించినవి. గూడూరునుండి మనుబోలువరకు మూడుమైళ్ల వెడల్పున వెల్లువ ఒకటిగానేయుండినది. పొట్టంబోను. కలిచిల వెన్నువెల్లపెట్టురూయుండిన మొలగొలుకుల పైరు వరుసగా 3 దినములుమునిగి నీళ్లలోనే యుండినవి. వర్లపుచేలు 5, 6 దినములు మునిగియుండినవి. చాలమట్టుకు పొట్టలుపొరిపోయినవి. షుమారు 1600 పుట్లధాన్యము (పంట) నష్టము కావచ్చును. ఈశ్వరకోరమొదలగు లేతపైరులన్నిపొరిపోయినవి, మరల సాగుచేయవలెను. విత్తనపుగింజలు లేవు. పశువులకు మేతలేదు. గూడూరులో ఒక్క మాదిగ బంధువు ప్రవాహములోపడి చనిపోయినాడు. నెల్లూరు-గూడూరురోడ్డు 85/1 మైలులో చల్లకాలవకు ఉత్తరము సుమారు 300 అడుగులపొడుగున పది అడుగులలోతున రోడ్డుతెగిపోయినది. మనుబోలు దగ్గర కళ్వేటియొద్దకూడ గండిపడినవి. ఆ పది రోజులు ప్రయాణమునకు వీలు లేదు. హైవేస్ డిపార్టుమెంటువారు గండిలను పూడ్చుటకు దురుగా పనిజేయించుచున్నారు. ఈవెల్లువకు గూడూరు చెర్వుకట్టక్రిందనుండే ట్రంకురోడ్డు (83 మైలు కడపటి ఆఖపర్లాంగులు)పైన రెండడుగులపైన్లు ఎదిచియుండినవి. చల్లకాలవ పొల్లుకట్టలుతెగి దేంపై ప్రవహించి చాలపొలములలో మట్టిపెట్టినది. ఆ పొలములు ఈ సంవత్సరము సాగుకువచ్చిరావు.

నరసింగరావుపేటలోని పడమటి భాగమునను, చింపిరివాడ్ల తోటదాంకలోను, రామిరెడ్డి పల్లెలో పడమటిభాగమునను, చింగీసాహెబ్‌తోటలోను, సాధుపేటలోను, మహమ్మదీయపాళెములోనుతూర్పువీధిలో పూలతోటలోనువుండే పూరింపులుచాలవరకు పడిపోయినవి. షుమారు 3పందలుటపి. ఆభాగములలో 3, 4 అడుగులలోతు నీరుపారినవి.

గూడూరు మజరా పురిటిపాళెమను గ్రామమంతా మునిగిపోయినది. అపూరిలో ఆరుఅడుగులలోతు నీరుపారినది. ఒక్కయిల్లు తప్ప మిగిలినయిండ్లన్నియు కూలిపోయినవి. అపాళెములో నివసించువారందరు హరిజనులు. వారు చల్లినమెట్టపైరులన్ని పోయినవి.

పడమర గూడూరు మజరా వేములపాళెములోకూడ అందరు హరిజనులు నివసింతురు. వారున్ను, కొళాయిల యిళ్లాయింటిలో వున్నవారున్ను 4 దినములు అన్నములేక వెల్లువల మధ్యనుండిరి. కొళాయిల యిండ్లునువుండేయింటిలోనికి నీరుపోయి అవి చెడిపోవుటచే 6 తేదినుండి గూడూరులో కొళాయిలలో నీరువచ్చుటలేదు. వెయ్యాస్సుల రామచంద్రారెడ్డిగారి యిలాకాపశువులు సైదాపురంనుండి సుమారు 800 ఆవెల్లువలలో కొట్టుకొనివచ్చినవి. కొన్ని వీందూరు పూండ్లగ్రామములలో ప్రాణములతోనున్నవని అనుకొనుచున్నారు. చాల అవులుచచ్చి గూడూరుకు తూర్పుభాగములోవుండే పడవపొలములలో పడియున్నవి. కొన్నిచచ్చి యింకా క్రిందకుకొట్టుకొనిపోయినవి.

తిప్పగుంటపాళెంమాలవాడలో చాలయిండ్లుపడిపోయినవి. వీరూరుప్రక్కనకొత్తపూడులో మూడడుగులలోతు నీరుపారినవి. చాలభాగమయిండ్లు పడిపోయినవి. చినకట్టువపల్లెమాలవారి, కొలనుకుదురు మునగి చాల యిండ్లుపోయినవి. చెన్నూరుట్రంకురోడ్డు చాలచోట్ల తెగిపోయినది. అక్కడి మాగాణిలో చల్లియుండె యీశ్వరకోర మొదలగు లేతపైర్లు యెక్కువభాగము కొట్టుకొనిపోయినవి. వీరూరుచెరువు తెగిపోయినదట. వాకాడులో చాలయిండ్లు పడిపోయినట్లు, గూడలిపూడు చాలనష్టపడినట్లు తెలుస్తున్నది. గూడూరులో పురపాలకసంఘ దెబ్బలులేదు. బీహాళెములో వేసియుండు లేతపైర్లన్ని పాడిపోయినవి.

గూడూరులో వెల్లువలవలన బాధింపబడినవారికందరికి గవర్నమెంటువారు మూడుదినములు అన్నము పెట్టించినారు. పసుపులేటి సిద్దయ్య కసిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి ప్రభృతులు వారిభోజనాదివిషయములలో ధాంత్రిస్తిగాపనిచేసినారు. పొలాలలో వుండే ఊనాడులు మూడునాలుగుదినములు వెల్లువలమధ్య దెబ్బపై నివసించినారు. వెల్లువలు తగ్గగానే గూడూరు రైతులు వారిచిమకొనివచ్చి రెండుమూడుదినములు వారికన్నముపెట్టించిరి. చాల గడ్డివాములు కొట్టుకొనిపోయినవి. ఇంచుమించు అన్ని మట్టిగోడలు పడిపోయినవి. గూడూరు, పరిసరగ్రామములలో సుమారు 2500 మంది యిండ్లులేక యున్నారు. వారిలో అనేకులు బీదవారు. చెన్నూరులో అనుకోటలన్ని చాలవరకు నష్టపడినవి. కోట పరిసర గ్రామాలలో పైరులకు చాలనష్టము సంభవించినట్లు వార్త. వీందూరు, చంటకిపాళెము, తిప్పగుంటపాళెము మొదలగు గ్రామాలలో వేసిన జొన్న వగైరా మెట్టపైరులన్నీ నాశనమైనవి.

గూడూరులో నవంబరు తే 1 దినుండి యిప్పటివరకు షుమారు 60 వరుసలవాన కురిసినదట. గూడూరికి ఎగువ చాలచెరువులు తెగిపోయినట్లువార్తలు. సరియైన సమాచారములు తెలియుదు. మొత్తంమీద గూడూరు, చెన్నూరు, వీందూరు, పురిటిపాళెము, తిప్పగుంటపాళెము, కోట, కొత్తపాళెము మొదలగు గ్రామములలోని పైరులకు చాలనష్టము వాటిల్లినది వర్షములోని అనలు. ముఖ్యముగా కూలీలు మూడు దినములు వరుసగా ఆహారములేక యుండిరి.

## నాయుడు పేటవార్తలు.

### చాలవూళ్లలో యిండ్లుపడిపోయాయి. చెరువులు తెగిపోయాయి. ఆహారానికి బాధపడుతున్నారు. రిలీఫ్‌కమిటీ యేర్పడింది.

—వేనాటి వెంకటరెడ్డి.

### స్వర్ణముఖి వెల్లువ.

స్వర్ణముఖినది విపరీతంగా పొంగుటవల్ల తుంబూరు, మర్లపల్లె, గునపాటిపాళెం వగైరా గ్రామాలంతా వెల్లువలో మునిగిపోయినవి. ప్రాణనష్టమేమీలేదు. 5, 6 తేదుల అధికవర్షాలవల్ల స్వర్ణముఖి, షలికాలువ మామిడికాలువల ప్రవాహాలవల్ల గునపారు, గునపాటిపాళెం, పెళ్ళకూరు, తిమ్మారెడ్డివాగు, అక్కారెడ్డికండ్రిగ మున్నగు గ్రామాలయందు పిల్లమట్టుకొని గ్రామాల్లోపైనం 4, 5 అడుగులపిట్ల రెండు మూడు రోజులు పారినవి.

స్వర్ణముఖివంతెన వంగిపోయి 3 దూలాలు పడిపోయి ప్రమాదంగున్నందున దాని మీద రాకపోకలాపివేశారు.

### నష్టము.

అయిదారుమంది మనుష్యులు. 150 ఇండ్లు, 400 పశువులు, 300 లకుపైగా సన్నజీవాలు కొట్టుకొనిపోయినవి. వెయ్యఎకరాలు వరి, పసుపు, మిర్చి యివన్నీగూడా మునిగిపోయినవి. ఈనదులకు పొల్లకట్టలులేనందున ప్రతిసంవత్సరం యీవిధంగా బాధ

—కొరవ 5-వ పేజీలో

D. C. M. 78 B.

## నిస్సారమైన మీ భూమికి కావలిసినది ఫాస్ఫేటు ఎరువులు



నాణ్యమైన, అధికమైన వరి, గోధుమ తదితర దినుసుల పంటలు.

మీభూమి మాగాణి అయినా లేక మెట్ట అయినా, ఇసుక లేక గులక కలిగినది అయినా దానికి తగినబలం చేకూరి, మామూలుగా పండేది అధికం కావాలంటే తగినంత ఫాస్ఫేట్లు ఎరువులు రూపకంగా అవసరము.

డి. సి. యమ్. సూపరు ఫాస్ఫేట్లు అత్యుత్తమమైన ఎరువు, ముఖ్యంగా వరి, గోధుమ, టీ, కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, బంగాళాదుంపలు, పళ్లు, కూరగాయలు, జనప, జొన్న మొదలైన పంటభూములకు అమోఘమైనవి.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డిసిఎమ్ సూపరు ఫాస్ఫేట్లు

సూపరుఫాస్‌ఫేట్ల ప్రయోజనాలు, వెలలు మొదలైన వివరాలకు:

డి. సి. యమ్. కెమికల్ వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211, నజాఫ్‌ఘర్ రోడ్డు, ఢిల్లీ.

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.